# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం 11 జూన్ 2025



## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 10 (నినాదం న్యూస్) :**
ఈనెల జూన్ 21, 22 న నిర్వహించే సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మావోయిస్టు లతో శాంతి చర్చలు జరపాలని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా మహాసభలు మంచిర్యాలలో ఈనెల 21న ప్రదర్శన మరియు బహిరంగసభ 22 న ప్రతినిధుల సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభలలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, ఎమ్మెల్యే, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆనాడు తెలంగాణ ఆశయాల కోసం ఆకాంక్షల కోసం ఏర్పడినటువంటి ప్రభుత్వం ప్రజల యొక్క విశ్వాసాన్ని కోల్పోయి రాజాధికారాన్ని కూడా కోల్పోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న ప్రజల యొక్క ఆశలు ఆకాంక్షలు నీరుగార్చకుండా కాంగ్రెస్ ఇచ్చినటువంటి వాగ్దానాలు ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నామని తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, నాయకులు మేకల దాసు, కొట్టే కిషన్ రావు, రేగుంట చంద్రశేఖర్, మిట్టపల్లి వెంకటస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ ఏర్పాటులో తన వంతు సహాయ సహకారాలు అందజేశారని వెల్లడించారు. వైద్యుడిగా నాయకుడిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో వారి రాజకీయ జీవితం ఉన్నతంగా ఉండాలని నాయకులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, సాయిని రవి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి సదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దమల రవి తో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే కు నోట్ బుక్స్ బహుకరణ...**
కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి విద్యార్థులకు అందజేయడానికి నోట్ బుక్స్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి సాయిని రవి సుంకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో కాంగ్రెస్ నేతల సంబరాలు



**జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్):**
జనహృదయనేత కాంగ్రెస్ పార్టీ జిల్లా రథసారథి మాన కొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం తో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు మైనార్టీ నాయకులు ఎండి సలీం పాషా ఆధ్వర్యంలో టపాసులు పేర్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి రాకముందు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషిచేసి పార్టీ అభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అని అన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బల్మూరి వెంకట్ పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ క్యాడర్ను పెంచిన ఘనత వెంకట్ కే దక్కుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే పుట్టినరోజు ఎమ్మెల్సీకి అదనపు బాధ్యతలు అప్పగించడం శుభసూచకమని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు ఆ నేతలు మరింత కృషి చేస్తారని ఆశిస్తూ చౌరస్తాలో మిఠాయిలు పంచిపెట్టి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎగ్గని శ్రీనివాస్ ఓల్లాల శ్రీనివాస్ వంగ రామకృష్ణ రంజిత్ రెడ్డి నాగరాజు సుమన్ శివ శ్రీనివాస్ శ్యాంసుందర్ రమేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఘనస్వాగతం

**కరీంనగర్, జూన్ 10(నినాదం న్యూస్):**
మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారి ధర్మపురి నియోజకవర్గం వెళ్తున్న క్రమంలో కరీంనగర్ బైపాస్ ఎన్టీర్ విగ్రహం వద్ద సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఎండి తాజద్దీన్, కొరివి అరుణ కుమార్, సమద్ నవాబ్,గుండాటీ శ్రీనివాస్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి,అట్టెపు వేణు,దన్న సింగ్, మీరజ్ పాల్గొన్నారు.



# బిజెపి ఏమి సాధించిందని సంబరాలు

- సంబరాల పేరిట అబద్ధాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం
- బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్

**కరీంనగర్, జూన్ 10(నినాదం న్యూస్):**
రెండోసారి ఎంపీగా గెలిచి కేంద్ర సహాయ మంత్రి అయి సంవత్సరం గడిచిన బండి సంజయ్ కేంద్రం నుంచి చిల్లి గవ్వ తేలేదు అని హెద్దేవా చేసిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ మీ సేవా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,ఈజీఎస్, అమృత్ లాంటి ఆన్ గోయింగ్ పథకాల పనులను చూపెట్టి సంబరాల పేరిట అబద్ధాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం బీజేపి నేతలు చేస్తున్నారు.పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎలాంటి అభివృద్ధి చేయకున్న బీజేపీ నేతలు సంబరాలు నిర్వహించడం విడ్డూరంగా ఉంది. బండి సంజయ్ కు చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నవోదయ




పాఠశాలలు, సైనిక్ స్కూల్స్ మంజూరు చేయించాలి. అన్నారు. వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను ప్రసాద్ స్కీంలో చేర్చి అభివృద్ధి చేయాలి.కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతిరోజూ రైలు నడిచేలా చర్యలు తీసుకోవాలని నిరుద్యోగ యువత ఉపాధి కోసం కేంద్రం నుంచి కొత్త పరిశ్రమ ఏర్పాటు చేయించాలి.కరీంనగర్ అభివృద్ధి కోసం 200 కోట్లు మంజూరు చేయించాలన్నారు.డంప్ యార్డు తొలగింపుకు ఇస్తామన్న వంద కోట్లు ఏమయ్యాయి.

**బి.అర్.ఎస్ చేసిన అభివృద్ధిని బీజేపీ తన ఖాతాలో వేసుకోవడం హాస్యాస్పదం.**
గతంలో ఐదేళ్లు ఎంపీగా, ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఏడాది కాలంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి నిధులు తేలేదు.మోసం చేసి రెండు సార్లు గెలిచి నయాపైసా అభివృద్ధి చేయని బండి సంజయ్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. కేసీఆర్, కేటీఆర్ ను తిట్టి నువ్వు నాయకుడివి అయ్యావు.అవినీతి అనకొండలను పక్కన పెట్టుకొని బండి సంజయ్ అవినీతి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.అవినీతి పరులు నీ చుట్టూ ఉన్నారు వారిని ముందుగా ప్రక్షాళన చేపట్టుకో అని హితావు పలికారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన బి.అర్.ఎస్, కేసీఆర్, కేటీఆర్ లపై ఇప్పటికైనా దుష్ప్రచారాలు మానుకో.బండి సంజయ్ కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేయలేదని నిరూపిస్తాం బిఆర్ఎస్ పార్టీ బహిరంగ చర్చకు సిద్ధం. మీరు సిద్ధమా.అని సవాల్ విసిరారు.కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, కొత్తపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,బిఆర్ఎస్వి నగర బొంకూరి మోహన్, బిఆర్ఎస్ పార్టీ నగర నగర మైనార్టీ అధ్యక్షులు షౌకాత్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, ఆరె రవి గౌడ్, జెల్లోజీ శ్రీనివాస్, డివిజన్ల ఇన్చార్జిలు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, నారదాసు వసంతరావు, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు సతినేని శ్రీనివాస్, నాగుల కిరణ్ కుమార్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

### సైదాపూర్ ఎస్సై భార్గవ్ పై
# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

- రాజ్యాంగమే మా జాతులను కాపాడుతుంది
- చట్టం సామాన్య ప్రజలకు, పోలీసులకు సమానమే అని నిరూపించబడింది
- మహేందర్ కుటుంబానికి ప్రాణహాని ఉంది
- తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్




**జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్):**
దళిత యువకుడు మహేందర్ పై సైదాపూర్ ఎస్సై భార్గవ్ దాడి చేసిన ఘటనలో ఆయనపై అదే పోలీస్ స్టేషన్ లో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందని టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. మంగళవారం హుజరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల రోజుల కిందట దళితుడైన బత్తుల మహేందర్ ను ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి, అజయ్ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంలో దళిత సమాజం విజయంగా భవిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై చట్టం పై గౌరవంతో పోరాడాము ఆ పోరాట ఫలితమే ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ కానిస్టేబుల్స్ పై కేసు నమోదు చేయడం జరిగింది పోలీసులపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే పోలీస్ అధికారులు తప్పులు చేస్తే చూస్తూ ఊరుకోవద్దని తప్పకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అలాంటప్పుడే పోలీసులపై గౌరవం ఉంటుందని లేకుంటే పోలీస్ వ్యవస్థ పైనే నమ్మకం పోతుందని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాము పోలీసు అధికారులు ఇప్పటికైనా అన్యాయాన్ని గుర్తించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినందుకు వారికి ప్రజల్లో గౌరవం పెరిగిందని తెలియజేస్తున్నాం మా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన తప్పకుండా వారి పక్షాన పోరాడుతామని మా జాతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని తప్పకుండా రాజ్యాంగం పరిధిలో పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేస్తున్నాం ఎస్సై భార్గవ్ ను కానిస్టేబుల్స్ ను వెంటనే సస్పెండ్ చేస్తూ అరెస్టు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం ఈ విలేకరుల సమావేశంలో బాధితుడు బత్తుల మహేందర్, బాధితుడి తల్లి బత్తుల శంకరమ్మ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ న్యాయవాది జీడి రవితేజ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మాదిగ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న బిజెపి ప్రభుత్వం

**జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్):**
పేదల సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు అన్నారు.11 ఏళ్ళ మోడీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం కార్యక్రమాల పట్టణ కార్యశాల జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కొలకాని రాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రపంచంలో అతిపెద్ద 4వ ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించిందని అన్నారు. కరోనా వైరస్ వల్ల ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభం ఏర్పడినా మన దేశంలో మోడీ సమర్థవంతమైన సుపరిపాలన వలన ఆర్థిక అభివృద్ధి పెరిగిందని, కరోనా కాలం నుండి ఉచిత రేషన్ బియ్యం దేశ ప్రజలకు గత ఐదు సంవత్సరాలుగా మోడీ ఇస్తున్నారని, ఇప్పుడు రాబోవు వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని మోడీ ప్రభుత్వం ఒకేసారి మూడు నెలల ఉచిత బియ్యం అందిస్తుందని ప్రజలు గమనించాలని సూచించారు.మోడీ 11 సంవత్సరాల పాలనలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి వందల మంది ఉగ్రవాదులను మట్టుబెట్టారని, కేవలం మోడీ ప్రభుత్వం మనదేశ సైనికులకు పూర్తి స్వేచ్ఛ



ఇవ్వడం వల్లనే మన సైనికులు పాకిస్థాన్ దేశంలోకి వారి ఇండ్లలోకి పోయి వారిని మట్టుబెట్టారని తెలిపారు. మన ఆర్మీ సైన్యానికి మద్దతుగా జమ్మికుంట పట్టణ ప్రజలు ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమా రెడ్డి, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, కొరె రవిందర్, ఇటుకాల స్వరూప, అప్పం మధు, యగ్గని చందు, కొమ్ము అశోక్, బూరుగుపల్లి రాము, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, గండికోట సమ్మయ్య, కొండాపర్తి ప్రవీణ్, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి, ఆకుల పోచయ్య, విజేందర్, శరత్, కేశ స్వరూప, కనుమల్ల లక్ష్మి, కొంద్ర సులోచన, కేశపురం శ్రావణి, పత్తి జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

### -బడిబాట కార్యక్రమంలో ఎంఈఓ మంతెన హేమలత

**జమ్మికుంట, జూన్ 10 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు నిర్వహించారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉత్తమమైన బోధన బోధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈనెల ఆరో తేదీ నుండి 19వ తేదీ వరకు ప్రతి గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో మండల విద్యాధికారి హేమలత ఆధ్వర్యంలో నాగంపేట గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులతో కలిసి



మానవహారం నిర్వహించారు. అనంతరం మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం అనేక రకాలైన వసతులు కల్పించడంతోపాటు నాణ్యమైన బోధన అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం ఉపయోగించడం జరుగుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపించకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలో నేడు ఉదయం 8:30 నుండి 10 గంటల వరకు కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పట్టణ ఇన్చార్జి ఏ ఈ కట్కోజ్వల సురేష్ తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని కొండూరు కాంప్లెక్స్, లైబ్రరీ ,పాత మార్కెట్ ఏరియా యాక్సిస్ బ్యాంక్ ఏరియా మురళి టాకీస్ ఏరియాలో చెట్ల కొమ్మలు ఫాల్ట్ ఇన్సులేటర్లు ట్రాన్స్ఫార్మర్ ఏ బి స్విచ్ రిపేర్ లూస్ జంపర్లు సరి చేయడం పనులు ఉండడంవల్ల విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మత్తులు చేయడం జరుగుతుందని అంతరాయానికి పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## ప్రజావాణి మిర్యాలపై స్పందించిన ఉప కమిషనర్

### -ఎస్సార్ నాయక్ నగర్‌లో పారిశుద్ధ్య సిబ్బందిపై ఆగ్రహం



**కుత్బుల్లాపూర్, జూన్ 10 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సుభాష్ నగర్ డివిజన్ ఎస్ ఆర్ నాయక్ నగర్లో నెలకొన్న పలు సమస్యలు పేరుకుపోతున్న పారిశుధ్యం పై ఫిర్యాదు చేశారు. ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుపై డిప్యూటీ కమిషనర్ నరసింహన్ స్పందించి మంగళవారం ఈ ప్రాంతంలో పర్యటించారు. పేరుకుపోయిన చెత్తాచెదారం ను పరిశీలించి సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ నాయక్ నగర్ విచ్చేసిన డిప్యూటీ కమిషనర్ నరసింహన్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుబ్బల లక్ష్మీనారాయణ,ఆలూరి వెంకట శేషాచారి, పి వీ భాస్కర్ రెడ్డి ,హరిబాబు యాదవ్,పూర్ణ చందర్ గుప్త,శ్యామ్,కూరపాటి ప్రభాకర్, పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు

### -కలెక్టర్ ప్రతీక్ జైన్



**కోడంగల్ ,జూన్ 10 (నినాదం న్యూస్):**
భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు, కొడంగల్ మండలం రావులపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారు, అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు, వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు, స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను, రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు, ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు, ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు, ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## రాజీ మార్గమే...రాజ మార్గం

### జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి! : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట ప్రతినిధి, జూన్ 9 (నినాదం న్యూస్):** వివాదాలు అనేవి పెంచు కోవాలను కుంటే జీవితకాలం కొనసాగుతాయి... ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసి పోతాయని రాజీ మార్గమే రాజ మార్గమని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీ పడదగు కేసుల లోని కక్షీ దారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14.06.2025 వ తారీఖు వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షి దారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరూ తమ ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

### లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జూన్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు అన్నారు. మంగళవారం పోలీస్ అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీ మార్గాన్ని ఎంచుకొని వివాద రహిత జీవితాలను గడిపే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల్లో రాజీపడితే ఇరువర్గాలకు మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీని యర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, జిల్లా అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డి.ఎస్.పి సంపత్ రావు, సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాల ముఠా అరెస్ట్

- 65 లక్షల విలువచేసే 22 క్వింటాల పత్తి విత్తనాలు స్వాధీనం
- మరో నిందితుడు ఇంట్లో 98 నకిలీ విత్తనాలు గుర్తింపు
- రైతులు నాణ్యత పరిశీలించి కొనుగోలు చేయాలి: జిల్లా ఎస్పీ కే.నరసింహ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 10 (నినాదం న్యూస్)** నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్న ముఠాను జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ నరసింహ వివరాలను వెల్లడించారు. సుమారు 65 లక్షల విలువచేసే 22 క్వింటాల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని ఆరుగురు నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. సోమవారం ఆత్మకూరు పిఎస్ పరిధిలో పాతర్లపాడు బస్ స్టేజి వద్ద సిసిఎస్ ఆత్మకూరు పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తుం డగా మహబూబాబాద్ జిల్లా నుండి మరిపెడ మండలం కు చెందిన తండ నగేష్ ను అరెస్టు చేశామని నిందితులు వద్ద నుండి 120 ప్యాకెట్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఏ వన్ నిందితుడు వెలుగు శ్రీను ఇంట్లో తనిఖీలు నిర్వహించగా అరుణోదయ కంపెనీ పేరు తో గల 98 ప్యాకెట్లు నకిలీ విత్తనాలను సీజ్ చేశామని పేర్కొన్నారు. రైతులు విత్తనాల నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలని సూచించారు. కేసులో అద్భుతంగా పనిచేసిన రూరల్ సిఐ రాజశేఖర్ మునగాల సిఐ రామకృష్ణారెడ్డి ఇన్స్పెక్టర్ శివకుమార్ ,ఎస్సై లు హరికృష్ణ, శ్రీకాంత్ యాదవేందర్, హెడ్ కానిస్టేబుల్ విద్యాసాగర్ రావు, రాజేందర్ రెడ్డి ,శ్రీనివాస్, కర్ణాకర్ కానిస్టేబుల్ ఆనంద్ ఇతర సిబ్బందిని అభినందించారు.



## మున్సిపల్ కార్మికుల సేవలు మరువలేనివి

- మున్సిపల్‌ను శుభ్రంగా ఉంచడంలో పరిశుద్ధ కార్మికుల పాత్ర కీలకం
- మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి, ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల జూన్ 10(నినాదం న్యూస్):** మున్సిపల్ కార్మికుల సేవలో మరువలేనివని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం వద్ద 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు. వన మహోత్సవం సందర్భంగా మున్సిపల్ శాఖ డైరెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపల్ లో పనిచేస్తున్న ప్రజారోగ్య సిబ్బంది సేవలు మరువలేనివని వాటికి వెలకట్టలేమని అన్నారు. మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యంగా ఉన్నప్పుడే మున్సిపల్ ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మనం తీసుకునే ఆహారం వాతావరణం లో వస్తున్న మార్పులు ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరూ అనారోగ్యాల బారిన పడుతున్నారని ఇలాంటి పరిస్థితిల్లో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయరాదని ప్రతి ఒక్కరు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరారు. మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. మున్సిపల్ ను శుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ కార్మికుల పాత్ర కీలకమని అన్నారు. అలాగే 100 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్లను శుభ్రపరచడం, డ్రైనేజీలను క్లీన్ చేయడం, కాలనీలను పరిశుభ్రంగా ఉంచడం మొక్కలు పెంచడం, ఇలా మరెన్నో ప్రణాళికలో భాగమని తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ వచ్చే సంవత్సరం కల్లా అభివృద్ధి చేసుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. శానిటేషన్ ప్రజారోగ్య సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అందులో భాగంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని తెలిపారు. మున్సిపల్ శాఖ డైరెక్టర్ సమావేశంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే మెస్మ సభ్యులకు 3 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజీ చెక్కును ఎమ్మెల్యే మున్సిపల్ డైరెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ పాల్గున, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, బలవంత రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, షాబాద్ దర్శన్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు కేసారం రమేష్, లావణ్య శంకర్, మోహన్ రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, నరేందర్ గౌడ్, నరేందర్, మున్సిపల్ డైరెక్టర్ రాఘవేందర్, మెప్మ సభ్యులు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

- మాట ఇచ్చి నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్ చొరవతో బలహీన వర్గాలకు మంత్రి వర్గంలో ప్రాధాన్యం
- స్థానిక సంస్థల ఎన్నికల్లోను అన్నివర్గాలకు ప్రాధాన్యత : నీలం మధు
- రాహుల్ గాంధీ, రేవంత్,పీసీసీ చిత్రపటాలకు పాలాభిషేకం




**పటాన్ చెరు జూన్ 10 (నినాదం న్యూస్)** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ మంత్రి వర్గ కూర్పులో బహుజనులకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ గౌడ్ గార్ల చిత్రపటాలకు చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ... ఎన్నికల ముందు అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ బహుజన రాజ్యాధికారం సాధిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ మంత్రి వర్గంలో సామాజిక సమీకరణల ఆధారంగా బీసీ ముదిరాజ్ నుంచి వాకాటి శ్రీహరి,ఎస్సీ సామాజిక వర్గం నుంచి వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్‌లకు మంత్రి పదవులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే బడుగు బలహీన వర్గాల నాయకులకు ముఖ్యంగా ముదిరాజ్ బిడ్డకు మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని కొనియాడారు.బీసీ కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన రేవంత్ సర్కార్ జనాభా దామాషా ను ఆచరణలో పెట్టీ మంత్రి వర్గంలో అన్ని కులాలను భాగస్వామ్యులను చేశారని వివరించారు. బహుజనులకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని కులాలకు అవకాశాలు కల్పించాలని కోరారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో

## ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య.

**చేవెళ్ల జూన్ 10(నినాదం న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన్న హామీలను నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల సిపిఐ మహాసభలు మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల పైన మైనారిటీల పైన దాడులు పెరిగాయని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బడా బాబులకు బడా పారిశ్రామికవేత్తల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి పనిచేస్తుందని ఎన్నికలకు రాకముందు విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి పౌరుడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానన్న మోడీ 11 సంవత్సరాల ఆయన 11 రూపాయలు కూడా వేయలేని దుస్థితి నెలకొందని వాపోయారు ఒకపక్క యువతీ యువకులకు ఉద్యోగాలు రాక చెడు విసరాలకు బానిసలై బలైపోవడం జరుగుతుందని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తారన్న మోడీ లక్ష ఉద్యోగాలు చేయలేదని తెలిపారు అదే విధంగా రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని దానికి అనుగుణంగా ప్రజల యొక్క తరసరి ఆదాయం పెరగటం లేదని వాపోయారు రోజురోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ప్రజల కొనుగోలు శక్తి పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారాలను వచ్చిన తర్వాత ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రజలు చెల్లించే పన్నులు ఎక్కడ పోతున్నాయని ప్రశ్నించారు చేవెళ్లలోని 75 వ సర్వే నెంబర్ లో సుమారు రెండున్నర సంవత్సరాల నుండి భూ పోరాట కేంద్రంలోగుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు మంచినీటి సౌకర్యం కరెంటు సౌకర్యం మొబైల్ టాయిలెట్ సౌకర్యం కల్పించి పట్టాలు ఇవ్వాలని లేదా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు ఈరోజు జరిగిన చేవెళ్ల మండల మహా సభలలో నూతన కమిటీని 27 మంది కౌన్సిల్ సభ్యులతో 11 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు రెండవసారి సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శిగా ఏం సత్తిరెడ్డిని సహాయ కార్యదర్శులుగా ఎండి మక్బూల్ వడ్ల మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నుకోబడిన నూతన కమిటీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రభు లింగం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి సుభాన్ రెడ్డి ఏం సుధాకర్ గౌడ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ నీలని ఎలీషా కృష్ణ లలిత మీనాక్షి జయమ్మ బాబురావు పాపయ్య వినోద ఒగ్గు సత్యనారాయణ కృష్ణ చారి పోచయ్య అంజిరెడ్డి మల్లారెడ్డి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## సమాజం కోసమే జర్నలిజం

### టెక్నాలజీ ఉపయోగించి పాత్రికేయ వృత్తిలో రాణించాలి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జర్నలిస్టుల రెండు రోజుల శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా తెలంగాణ ప్రెస్ అకాడమి ఛైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి,జూన్10,(నినాదం న్యూస్):** మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమని తాము అప్డేట్ చేసుకుంటూ తమ వృత్తిలో రాణించేందుకు పాత్రికేయులకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నాంపల్లి లోని మీడియా అకాడమీలో నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్ జిల్లా పాత్రికేయుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకొని తమ వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని సమాజం పట్ల తమ వంతు బాధ్యతను పాత్రికేయులు నిర్వర్తించాలని అన్నారు. మేడ్చల్ మల్కాజిగి జిల్లా అభివృద్ధి పురోగతిపై అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పుడు మేడ్చల్ జిల్లా 70% జిహెచ్ఎంసి పరిధిలోకి మారడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇల్లు ధాన్యం కొనుగోలు మూడు నెలలకు సరిపడా సన్న బియ్యం సన్న బియ్యం పంపిణీ వంటి ప్రభుత్వ పథకాలు కొనసాగుతున్నాయని పథకాల పురోగతిపై వివరణ ఇచ్చారు. అనంతరం అదనపు కలెక్టర్ పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమా ధానాలు చెప్పారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులకు చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శిక్షణ తరగతులను బోధించారు.

